ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16
ఆదివారం 25 మార్చి 2018

# విద్యార్థులు ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి

## యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రసాద్‌రాజు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్‌రాజు

**జేఎన్టీయూకే, మార్చి 24:** విద్యార్థులు చదువుతో పాటు ప్రథమ చికిత్సపై కూడా అవగాహన కలిగి ఉండాలని యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాద్‌రాజు తెలిపారు. వర్సిటీలోని అలూమ్ని ఆడిటోరియంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, యూసీఈకే ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం విపత్తు నిర్వహణ ప్రథమ చికిత్స అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అగ్నిమాపక శాఖ అధికారి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు మంటలను నిలువరించే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ వైడీ రామారావు, డాక్టర్ రమణరావు, డాక్టర్ భవాని, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ పాల్ రాజారామ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మధుసూదనప్రసాద్, ప్రోగ్రాం డైరెక్టర్ పీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.